Korsapati And Prasad Thotakura Felicitated

# కొర్సపాటి, ప్రసాద్ తోటకూరకు ఘన సన్మానం



డల్లాస్ : ఇటీవల డాక్టర్ శ్రీధర్ రెడ్డి కొర్సపాటి, ప్రసాద్ తోటకూర హింద్ రతన్, భారత్ గౌరవ్ అవార్డులను పొందిన సందర్భంగా.. 'ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని గుర్తుంచుకుందాం.. ఈ విజయాన్ని పురస్కరించుకుని వేడుక చేసుకుందాం!' అనే నినాదంతో డల్లాస్‌లోని తెలుగువారు స్థానిక కోకిల ఇండియా రెస్టరెంట్‌కు చేరుకుని, అవార్డులు సాధించిన వీరిద్దరిపై అభినందనల వెల్లువలు కురిపించారు. ఈ కార్యక్రమానికి భారత సంతతికి చెందిన సుమారు 150 మంది ప్రముఖులు హాజరయ్యారు. డాక్టర్ కొర్సపాటి, తోటకూర ప్రసాద్ మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ సందర్భంగా విందు ఏర్పాటుచేశారు. అజయ్‌రెడ్డి, ఎన్.ఎం.ఎస్. రెడ్డి, ప్రసాద్ రెడ్డి మల్లు, రమణ్ రెడ్డి కిష్టపాటి, రామ్ కాల్వల, సతీష్ రెడ్డి, సురేష్ మండువ, శేషారావ్ బొడ్డు, సుబ్బారావ్ పొన్నూరు, వెంకటరెడ్డి ముసుకు, బల్కి చంకుర, తిరుమల రెడ్డి కుంబం, మనోహర్ రెడ్డి డాక్టార్ గుణుకుల శ్రీనివాస్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాన్‌టెక్స్), అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా), తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరిక (తానా), ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ , ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్‌ల సహకారంతో ఈ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ తోటకూర, డాక్టర్ కొర్సపాటిలను ఘనంగా సన్మానించారు. తొలుత టాన్‌టెక్స్ ప్రెసిడెంట్ ఎలక్ట్ ఎన్. ఎం.ఎస్. రెడ్డి సభికులకు సాదర స్వాగతం పలికి, ఇటీవల చారిత్రక ఘనత సాధించిన కొర్సపాటి, తోటకూర ద్వయాన్ని అభినందించారు. అనంతరం టాన్‌టెక్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి ఊరుమిండి భారత్ గౌరవ్, హింద్ రతన్ అవార్డులను, ఆ అవార్డులు ఇచ్చిన వ్యక్తులను గురించి వివరించారు. టాన్‌టెక్స్ కార్యదర్శి సురేష్ మండువ డాక్టర్ కొర్సపాటిని వేదిక మీదకు ఆహ్వానించారు. టాన్‌టెక్స్ అధ్యక్షులు చంద్ర కన్నెగంటి పుష్పమాలతో డాక్టర్ కొర్సపాటిని గౌరవించారు. అనంతరం తోటకూర ప్రసాద్‌ను రావు కాల్వల వేదిక మీదకు ఆహ్వానించగా, ఎన్.ఎం.ఎస్ రెడ్డి, తోటకూర ప్రసాద్‌ను గజ పుష్పమాలతో సన్మానించారు.



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గత జనవరి 25వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఎన్.ఆర్. ఐ వెల్ఫేర్ సొసైటీ ఇండియా అందించే హింద్ రతన్ అవార్డును భారత కేంద్ర మంత్రి, మహారాష్ట్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విలాస్ రావ్ దేశ్‌ముఖ్ చేతుల మీదుగా డాక్టర్ శ్రీధర్ కొర్సపాటి అందుకున్నారు. డాక్టర్ కొర్సపాటి ఇటువంటి అవార్డులను సుమారు 30 పొందారు. ఎన్.ఆర్.ఐ వెల్ఫేర్ సొసైటీ ఇండియా ఆదర్శవంతమైన విధానాలతో ఈ అవార్డును ప్రవాస భారతీయ ప్రముఖులకు ఇవ్వడానికి సంకల్పించింది. అమెరికాలో భారత సంతతికి చెందిన వారికి నిర్విరామ సేవలందిస్తున్నందుకు గాను డాక్టర్ కొర్సపాటి ఈ అవార్డ్ పొందారు.

ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్ షిప్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ అందించే భారత్ గౌరవ్ అవార్డును ప్రసాద్ తోటకూర పొందారు. పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ హెచ్.హెచ్. ఇక్బాల్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో భారత కేంద్ర మంత్రి ముకుల్ వాస్నిక్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును గత జనవరి 7వ తేదీన అందుకున్నారు. ఉత్తర అమెరికాలో వివిధ భారత సంఘాల ద్వారా సామాజిక సేవ రంగంలో అత్యుత్తమ నాయకత్వం వహించినందుకు ఆయన ఈ అవార్డ్ అందుకున్నారు. ఈ అవార్డులు అందుకున్న తోటకూర ప్రసాద్, డాక్టర్ కొర్సపాటిలను ఈ కార్యక్రమంలో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా తమ తమ శైలిలో అభినందన సందేశాలందించిన వారిలో డాక్టర్ తారకుమార్ రెడ్డి, ఎం.వి.ఎల్. ప్రసాద్, అజయ్ రెడ్డి, డాక్టర్ విశ్వనాథం పులిగండ్ల, గోపి చిల్లుకూరు, కుంభం, సుబ్బారావ్ పొన్నూరు, శేషారావ్ బొడ్డు, చంకుర, శ్యామల రుమాళ్ళ, అనంత్ మల్లవరపు తదితరులు ఉన్నారు.

అభినందన ప్రసంగాల అనంతరం ఎన్.ఎం.ఎస్. రెడ్డి, టాన్‌టెక్స్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ చైర్మన్ సత్యం కళ్యాణ్ దుర్గం, ఐఎఎన్‌టి అధ్యక్షులు నిరంజన్ రెడ్డి డాక్టర్ కొర్సపాటిని కాశ్మీర్ శాలువాతో సన్మానించారు. ఆటా రీజనల్ కో- ఆర్డినేటర్ సతీష్‌రెడ్డి, తానా ప్రాంతీయ డైరెక్టర్ మురళి వెన్నెం డాక్టర్ కొర్సపాటికి జ్ఞాపిక అందజేశారు.



ఐఎఎన్‌టి ఉపాధ్యక్షులు సూర్య త్యాగరాజన్, ఆటాకు చెందిన అనంత్ పజ్జూరు ప్రసాద్ తోటకూరను కాశ్మీర్ శాలువాతో సన్మానించారు. తానా కార్యదర్శి మోహన్ నన్నపనేని, టాన్‌టెఆక్స్ ఉపాధ్యక్షులు గీత దమ్మన్న ప్రసాద్ తోటకూరకు జ్ఞాపిక అందజేశారు. అనంతరం డాక్టర్ కొర్సపాటి ప్రసంగిస్తూ కార్యక్రమ నిర్వాహకులకు, తనకీ గుర్తింపు తెచ్చిన ఎన్.ఆర్.ఐ వెల్ఫేర్ సొసైటీకి డాక్టర్ కొర్సపాటి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘనత సాధించడంతో తనకు సహాయ సహకారాలందించిన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రసాద్ తోటకుర ప్రసంగిస్తూ.. కార్యక్రమ నిర్వాహకులకు, తనకీ గౌరవం దక్కడానికి కారకులైన ఐఐఎఫ్‌ఎస్‌కీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం ఆగస్ట్, డిసెంబర్ నడుమ డల్లాస్‌లో ఏర్పాటుచేయనున్న మహాత్మాగాంధి విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాట్లను ఆయన తన ప్రసంగంలో క్లుప్తంగా వివరించారు. చివరగా డాక్టర్ కొర్సపాటి, తోటకూర ప్రసాద్‌లను పుష్ప కిరీటాలతో సన్మానించారు. చివరగా కిష్టపాటి ఓట్ఆఫ్ థ్యాంక్స్ తెలుపుతూ.. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన సభికులకు, డాక్టర్ కొర్సపాటి, తోటకూర ప్రసాద్, ఈ కార్యక్రమానికి ఫొటోగ్రాఫర్‌గా వ్యవహరించిన టాన్‌టెక్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సుబ్బు జొన్నలగడ్డ, టీవీ 9కు చెందిన వెంకట్ ములుకుంట్లకు, కోకిల రెస్టరెంట్ యాజమాన్యానికి చెందిన శ్రీనివాస్ మన్నె, తిరుమల రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.